పౌష్టికాహార పక్షోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగుల పాల కేంద్రం భవనంలో శనివారం సీడీపీఐ శ్రీదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరై గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసరణ జరిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర - అనకాపల్లి : ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి స్వచ్ఛత కీలకమైన అంశం అన్న భావనతో జిల్లా పోలీస్ శాఖ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల నిలువు ప్రాంతాలు, రికార్డు గదులు మొదలైనవి శుభ్రం చేశారు. సిబ్బంది చెత్త తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న కలుపును , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ

సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ స్వచ్ఛతే ఆరోగ్యానికి నాంది. ప్రజలలో ఈ భావనను బలపరచడం పోలీసుల సహజమైన సామాజిక బాధ్యత," అని పేర్కొన్నారు. "పోలీసులు కేవలం న్యాయాన్ని కాపాడే వారే కాదు, సమాజ మేలు కోసం ముందుండే నాయకులు కూడా అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో, కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని, తమ చుట్టూ వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలో చెత్త నిర్వహణకు ప్రత్యేక డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం వంటి చర్యలపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఏ.ఓ రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మీ, ఎస్.రమేష్, ఎస్సైలు రమణయ్య, సురేష్ బాబు, విశ్వనాథం, గిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు . శనివారం ప్రగడ విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో అత్యంత వైభవంగా, కోలాట పోటీలు, తప్పెడు గుళ్ళు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా సీఎం జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికీ భోజనం వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్‌లో అయ్యన్న స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కె.కోటపాడు : ఉత్తమంగా చదివిన వారే పోటీ పరీక్షల్లో నెగ్గి అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని తహసీల్దార్ డి.రమేష్ బాబు అన్నారు. స్థానిక అయ్యన్న స్కూల్లో లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్, ఐఐటి నీట్ ఫౌండేషన్ కోర్సెస్ మరియుసాట్(సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం ఆధ్వర్యంలో జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవంలో గోల్డ్ మెడల్స్, ప్రశంస పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్.కె. జి.నుండి టెన్త్ వరకూ చదువుతున్న విద్యార్థులు మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించడం అయ్యన్న విద్యా సంస్థల్లో ఉత్తమ విద్యా బోధనకు అద్దం పడుతోందన్నారు. ఈ గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను మిగతా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో అందుబాటులో ఫీజుల్లో ఉత్తమ విద్యాభోధన చేస్తున్న అయ్యన్న విద్యా సంస్థలను తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ రమేష్ బాబు అన్నారు. డాక్టర్ ఖాశీం మాట్లాడుతూ ఉత్తమ విద్యా భోదనతో అత్యుత్తమ ఫలితాల సాధనే మా లక్ష్యం అన్నారు. లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్ లో విజేత లైన నర్సరీ, ఎల్.కె.జి., యు.కె.జి.విద్యార్థులు 49మందికి మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను, 6నుంచి 9వ తరగతికి చెందిన విద్యార్థుల్లో ఐఐటీ నీట్ కాంపిటీషన్స్ లో ర్యాంక్ సాధించిన విద్యార్డులు ఐదుగురు విద్యార్థులకు, అలాగే సాట్ లో ర్యాంక్స్ సాధించిన 5నుండి 9తరగతులకు చెందిన 16మంది విద్యార్థులకు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ ను తహసీల్దార్ రమేష్ బాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నూర్జహాన్, ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయులు పద్మిని,శ్రావణి, మున్ని, స్వాతి, చంద్రకళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారము గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆర్ పూర్ణమా దేవి అన్నారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ మంగతాయారు సూపర్వైజర్ సుశీల పాల్గొన్నారు.

మందుగుండు పేలుడు ఘటనలో మరో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కోటవురట్ల : కైలాసపట్నం శివారులో గల మందుగుండు తయారు కేంద్రంలో జరిగిన దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మడగల జానకిరామ్ (బాంబుల రమేష్) శనివారం ఉదయం విశాఖ ప్రైవేట్ హాస్పిటల్ లో మృతి చెందారు. ఈనెల 13న కైలాసపట్నం శివారులలో గల మందు గుండు తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన తెలిసినదే. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 9 మంది మరణించగా శనివారం మరో వ్యక్తి మరణించడంతో మృతుల సంఖ్య పదికి చేరింది. జానకిరామ్ కి భార్య ఇద్దరు పిల్లలు. పాప విజయ ఎంబిబిఎస్ చివర సంవత్సరం చదువుతుండగా, బాబు కిషోర్ బిటెక్ పూర్తి చేసి గ్రూప్ 1 ప్రిపేర్ అవుతున్నారు. జానకిరామ్ తోడల్లుడు తాతబాబు, మామ బాబురావు ఇప్పటికే ఈ దుర్ఘటనలోమృతి చెందారు, జానకిరామ్ కూడా మృతి చెందడంతో ఒకే కుటుంబంలో మామ ఇద్దరు తోడల్లుళ్లు మరణించడంతో ఆ కుటుంబం మగదిక్కును కోల్పోయినట్లుంది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రమేష్ అంతిమ యాత్రలో బంధువులు కుటుంబీకులు గ్రామస్తులు పాల్గొని రమేష్ అంత్యక్రియలు నిర్వహించారు.

పాయకరావుపేటలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ, దుర్గా కాలనీ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు రోడ్లు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, గూటూరు శ్రీనివాసరావు, ఎంపీడీవో జయప్రకాశరావు, ఈఓపిఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు, పంచాయతీ కార్యదర్శి అప్పల శివరాం, ఎంపీటీసీ కశింకోట సత్యనారాయణ, వేములపూడి అప్పారావు, పల్లా ప్రసాద్, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, గంపల చినరాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, సురా సుబ్రహ్మణ్యం, ఎల్లపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ శాఖా గ్రంధాలయమునకు పుస్తకములు బహుమతి

విశాలాంధ్ర - చీడికాడ : మండల కేంద్రంలో గ్రంథాలయమునకు శనివారం రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీ ముర్రు ముత్యాల నాయుడు కాంపిటీటివ్ డిక్షనరీ పురాణగ్రంధాలు పర్సనాలిటీ డెవలప్మెంట్ టెక్స్ట్ పుస్తకాలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు గ్రామీణ ప్రాంతం లో చదువు కొని హెచ్ పి సీ యల్ లో ఉన్నత మైన ఉద్యోగం లో వున్న యం ఈశ్వర రావు శ్రీపరవాడ శశిలను అభి నందించారు వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు అలాగే స్వచ్చంధ్ర కార్యక్రమం లో భాగంగా గ్రంధాలయ ఆవరణ శుభ్రం చేసి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీను బి.మహాలక్ష్మి నాయుడు బాలు సంతోష్ శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు

గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం సర్కిల్ ఎక్సైజ్ పోలీసులు శనివారం మధ్యాహ్నం గంజాయి పట్టుకున్నట్లు తెలియజేశారు. ముందస్తుగా రాబడిన సమాచారం మేరకు ప్రకారం చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఎదురుగా ఇద్దరు తమిళనాడుకు చెందిన వ్యక్తులు అనుమానంతో సంచరిస్తున్నారని వారి వద్ద ఎండు గంజాయి కలదని నమ్మదగిన సమాచారం మేరకు, ఉన్నతాధికారులు అనుమతితో పై ప్రదేశం నందు రైడ్ చేయగా వారు వద్ద నుండి 3.85 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో ఒకరు కోయంబత్తూర్ కు మదన్ బాలాజీ (18), మరొకరు తమిళనాడుకు చెందిన ఎస్ దినేష్ ఇద్దరు వ్యక్తుల్ని ఎన్.డి.పి.ఎస్. యాక్టు ప్రకారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు. ఎండు గంజాయిని పాడేరు లో గుర్తు తెలియని ప్రదేశంలో 10 వేలు కు కొని, వారి ప్రాంతంలో రూ.50 వేలు కి అమ్ముతామని నిందితులు తెలిపారు అన్నారు. గతంలో ఇలాగే నాలుగు సార్లు రవాణా చేసినట్లు వారు తెలిపారు. ఈ దాడుల్లో స్టేషన్ సీఐ కె.పాపు నాయుడు, ఎస్సైలు హనుమంతు సిబ్బంది పాల్గొన్నారు.

వారపు సంత వేలం పాట ఖరారు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్ .రాయవరం ప్రతి సోమవారం జరిగే వారపు సంత ఆశీలు వసూలు వేలంపాట నిర్వహించారు. ఎంపీడీవో సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వేలం పాటలో పలువురు హాజరు కాగా అందులో పి .నానాజీ అనే వ్యక్తి 36500 రుపాయలకు ఈ పాటను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో రాధా తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం
ఎంపీపీ బోకం సూర్యకుమారి

విశాలాంధ్ర - సబ్బవరం : పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలు, పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ లలిత కుమారి అధ్యక్షతన జరిగిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. రోజూ ఆహారంలో చిరుధాన్యాలను తప్పక తీసుకోవాలని సూచించారు.అంతకుముందు సిడిపిఓ వి.లలిత కుమారి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆరోగ్య భద్రత, పిల్లలు పెరుగుదల తదితర అంశాలపై సవివరంగా వివరించారు. పౌష్టికాహారాన్ని ప్రదర్శన చేసి పౌష్టికాహారాన్ని గర్భిణీలకు అందించారు.అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని ఎంపీడీవో వి. పద్మజ ,మండల ప్రత్యేక అధికారి కే .రమామణి, ఎంపీపీ బోకం సూర్యకుమారి నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసనం చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి చిన్నకృష్ణ, ఎం ఈ ఓ-2 ఎం జె రవీంద్రబాబు, ఎం పి హెచ్ఈ ఓ స్వర్ణలత, వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి కొండాజి,సర్పంచులు పడాల వెంకటరమణ, బలిరెడ్డి లక్ష్మి కనకరాజు, బండారు మంగ శ్రీనివాసరావు, అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - కొటవురట్ల : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కైలాసపట్నం పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. శనివారం స్వచ్ఛ్ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల మహిళలు యువకులు ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్ వాడి కేంద్రం నుండి ఎస్టీ కాలనీ వరకు గల రోడ్డు ఇరువైపులా ఉన్న తుప్పలు డొంకలు చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఆరోగ్య ఉప కేంద్రం వద్ద పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా పోలీస్ లలితా కుమారి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి, గంగాభవాని, వెలుగు వి బి కే, గ్రామ తెదేపా అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు, సప్పారపు సత్తిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

చోడవరంలో 'స్వచ్ఛహే సేవ'లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చోడవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛహే సేవ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చోడవరంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో పి.ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, ఎంపీపీ గాడి కాశమ్మ, అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛహే సేవ పై జిల్లా కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యానికి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. అనంతరం సద్భావ టీం ఆధ్వర్యంలో స్థానిక స్వయంభు విఘ్నేశ్వర ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ఫ్రిడ్జ్ వద్ద చలివేంద్రంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మజ్జిగ పంపిణీ చేశారు. వాహనదారులు పాదచారులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ అన్నారు. చోడవరం స్వయంభూ దేవాలయాల లేక్ వ్యూ రిపోర్టు వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా సద్భావ టీం సభ్యులు కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, సబ్ రిజి రిజిస్ట్రార్ గీతాలక్ష్మి, జిల్లా ప్రత్యేక అధికారి గిరి, మండల ప్రత్యేక అధికారి బి. రాజేశ్వరి, డిపిఓ శిరీష, తహసిల్దార్ రామారావు, మండల అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని అగ్ని మాపక వారోత్సవాలులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక అగ్ని మాపక అధికారి జి.వి.సత్య రాజు ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి, ఆసుపత్రికి వచ్చిన రోగులకి ఆసుపత్రిలో అగ్ని ప్రమాదముల జరిగినపుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగాయి ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ యస్.విద్యదర్శి, డెంటల్ డాక్టర్ ఆషా, కె.జేసుదాసు, ఎస్. రాజశేఖర్(ఐసీటీసీ) , జేడీఏ ఆర్టిడి పి.డి.వి. రత్న కుమార్ ,ఆసుపత్రి సిబ్బంది , అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్మన్ కె.ఎల్లాజీ, యం . శ్యామ్ కుమార్, బి.ఉదయ్ కుమార్ , సిహెచ్.బెనహర్ పాల్గొన్నారు.

చోరీ కేసును చేదించిన పోలీసులు

విశాలాంధ్ర - పరవాడ : పరవాడలో నాలుగు రోజుల కిందట జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం కేసు వివరాలను డి.ఎస్.పి విష్ణు స్వరూప్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పరవాడలో లాలం రమణమ్మ ఇంట్లో ఈ నెల 15వ తేదీన ఉదయం చోరీ జరిగింది. బాధితురాలు రమణమ్మ తన టిఫిన్ సెంటర్ కు వెళ్లి తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. ఇంట్లో ఉంచిన బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు గుర్తించిన ఆమె అదే రోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ విచారణలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల సమయంలో పరవాడ తహసిల్దార్ కార్యాలయం కూడలి వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన ఎస్. జగ్గప్పారావు అలియాస్ సంతోష్ గా గుర్తించారు. విచారణ చేసి నిందితుడి వద్ద నుంచి 8 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలు, రూ. 3200 నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే చోరీకి గురైన ఆభరణాలన్నీ రికవరీ చేసినట్లు డి.ఎస్.పి వెల్లడించారు. తక్కువ సమయంలోనే కేసును చేదించిన ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావుతో పాటు ఎస్సైలు కృష్ణారావు, మహాలక్ష్మి, ఏ ఎస్.ఐ బి.వై నాయుడు, హెడ్ కానిస్టేబుల్ సాయి సంతోష్, కానిస్టేబుళ్ల నాయుడు నాగేంద్ర తదితర సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం వెన్నెల పాలెంలో శ్రీ దుర్గ మాంబ అమ్మవారి పండగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోర్నమెంటును శనివారం తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు మానసిక ఆహ్లాదాన్ని ఇస్తాయన్నారు. ఈ క్రీడలు యువతకు ఎంతో ప్రయోజనకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించేందుకు ముందుకొచ్చిన తెలుగు యువతను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల సన్యాసిరావు, వెన్నెల ఏకుల అప్పారావు, గొవ్వ మారునాయుడు, బండారు సతీష్, నాయుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

అగ్ని బాధితురాలుకి అండగా ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం నుండి వడ్డాది వెళ్లే మార్గంలో లక్ష్మీపురం మిల్క్ సెంటర్ వద్ద మగసాల పూర్ణమ్మ, మగసాల గోవిందమ్మ లు పూరి గుడిసె దగ్ధమైన సంఘటనలో బాధితులను ఎమ్మెల్యే కె.ఎస్.ఎం.ఎస్‌రాజు శనివారం పరామర్శించారు. పూరి గుడిసెలో నివాసం వుంటూ, టీ కొట్టు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న, వీరి పూరిల్లు అగ్నికి ఆహుతి కావడం తో కట్టు బట్టలతో మిగిలారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా పనులు చేసుకుని తిరిగి వస్తుండగా కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణం గా కమ్మలు కి తగిలి మంటలు చెలరేగి ఆ పూరిళ్ళు పూర్తిగా దగ్ధం అయినది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి, విలువ అయిన వస్తువులు కూడ దగ్ధం అయిపోయాయి. సుమారు రెండు లక్షల రూపాయలు మేర ఆస్తి నష్టం జరిగి, బ్రతికి బయిట పడ్డారు. బాధితులు తో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ద్వార నష్ట పరిహారాన్ని అందించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఎస్. సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

విద్య ముద్దు - ఆత్మహత్య వద్దు



విశాలాంధ్ర - సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోమొదటి సంవత్సరం బిఏ చదువుతున్న కర్రి అప్పల నాయుడు నిన్న ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. అతని మరణానికి శాంతి చేకూర్చే విధంగా, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు, రెండు నిమిషాల మౌనాన్ని వహించి, ఆ విద్యార్థితో ఉన్న జ్ఞాపకాలనిఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.. ఆత్మహత్యల పరివ్యసానాలు గురించి ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి తెలియజేస్తూ, యుక్త వయసులో విద్యార్థులకు కలిగే వ్యామోహం, ప్రేమ ఒకటి కాదని, చదువే అన్నిటికీ చక్కని పరిష్కారాన్ని ఇస్తుందని, కాబట్టి విద్య పట్ల జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా కోరారు... ఒక మరణం వెనక కుటుంబం యొక్క శోకం, ఒక మిత్రుని బాధ, సమాజానికి తీరని లోటు ఉంటుందని, దయచేసి విద్యార్థులు ఎవరు ఇటువంటి మరణాలకు లోను కాకూడదని హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, డాక్టర్ వివి గోపాలకృష్ణ, డాక్టర్ ఎం రత్న ప్రకాష్, శ్రీ ఎం గోవిందరావు శ్రీ కె ప్రభుదాసు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో శుభ్రం చేసిన అధికారులు



విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్య నారాయణ వారి సిబ్బంది కార్యాలయం వద్ద శుభ్రం చేసి చెత్తాచెదారంను తీసివేయడం జరిగింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జె. రమేష్ బాబు తమ సిబ్బందితో కలిసి శుభ్రం చేయడంతో పాటు రికార్డులను భద్రపరిచారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం కార్యాలయాలు శుభ్రం చేయడం జరుగుతుందన్నారు.

కూటమి ఓటమిని అడ్డుకున్న 'కొణతాల'

మేయర్ అవిశ్వాస తీర్మానంలో కూటమిదే విజయం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో శనివారం జరిగిన మేయర్ అవిశ్వాస తీర్మానంలో విజయం మాదే అంటూ ధీమాగా ఉన్న కూటమి ఓటమి అంచులకు చేరుకుంటున్న దశలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చాకచక్యంగా వ్యవహరించడంతో కూటమి ఓటమి నుంచి బయటపడి విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం తమ కార్పొరేటర్లను మలేషియాలో క్యాంపుకు పంపించారు. అంతవరకు బాగానే ఉన్నా వైసీపీకి చెందిన కార్పొరేటర్ ను ఆకర్షించడంలో వెనుకబడ్డారు.



ఇవన్నీ గమనించిన "కొణతాల" తన అనుచరుడైన గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు కార్పొరేటర్ తిప్పల వంశీని కొద్దిరోజుల క్రితం అనకాపల్లి జనసేన కార్యాలయానికి పిలిపించి పార్టీ కండువా వేసి జాయిన్ చేసుకొని మలేషియా క్యాంపునకు తరలించారు. శనివారం జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఆ క్యాంపులో వంశీ కనిపించకుండా పోవడంతో కూటమి నాయకులు తీవ్ర ఆందోళన చెందారు. విషయం తెలుసుకుని రంగంలో దిగిన "కొణతాల" వంశీని కలిసి ఆయనకున్న ఒత్తిడిని తెలుసుకొని నేనున్నానంటూ భరోసా ఇచ్చి మరో మారు జనసేన కండువా కప్పి స్వయం గా వంశీని ఓటింగ్ కి తీసుకెళ్లడం, ఆ ఒక్క ఓటుతో అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయం సాధించడంలో కొణతాల కీలక పాత్ర పోషించాలని చెప్పడంలో సందేహం లేదు. అంతేకాకుండా వైసీపీకి చెందిన కొంతమంది కార్పొరేటర్లు కొణతాల మీద ఉన్న అభిమానంతో కూటమికి సపోర్ట్ చేసినట్లుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఏదేమైనా అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయం సాధించడంలో కొణతాల మరొక్కసారి తన రాజకీయ చతురతను ప్రదర్శించారు.

చెత్త కుప్పలు లేని సమాజమే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం



విశాలాంధ్ర - రాంబిల్లి : స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - 2047 సంకల్పంలో భాగంగా శనివారం మండల ంలో హరిపురం సచివాలయ పరిధిలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని చీపురు పట్టుకొని వీధులను ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ఖచ్చితంగా ఈ కార్యక్రమం జరగాలని, నియోజకవర్గంలోనే హరిపురం గ్రామాన్ని పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. ఇంటింటా నూరు శాతం చెత్త సేకరిస్తూ, దానిలో ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలతో పాటుగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూళి దేవుడమ్మ,సచివాలయ కార్యదర్శి గంగరాజు, సచివాలయ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ధూళి అప్పారావు,టీడీపీ నాయకులు అప్పలనాయుడు గారు,కోన అప్పలనాయుడు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యవరంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని సత్యవరం గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ మహిళలు శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, తోట నగేష్, కంకిపాటి వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, బొంది కాశీ విశ్వనాథ్, చిక్కాల శ్రీను, ఏనుగుల చిన్న, కీర్తి సీతారాం, వడ్డాది వాసు, ఆచంట దొరబాబు, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ విధానాలు ఈ దేశానికే ప్రమాదకరం

విశాలాంధ్ర - మునగపాక : బిజెపి అవలంబిస్తున్న విధానాలు దేశానికి పెను ప్రమాదంగా మారబోతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన దొరబాబు ఆందోళన వ్యక్తం చేశారు.మునగపాక మండల 5వ మహాసభ శనివారం అనకాపల్లి సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ఆడారి రామారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ దొరబాబు హాజరై దేశంలోను, రాష్ట్రం లో వున్న రాజకీయ పరిస్థితులపై ప్రసంగించారు. మునగపాక మండల కార్యదర్శి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ మళ్ళ మాధవరావు మాట్లాడుతూ. ప్రపంచ దేశాల పైన అమెరికా పెత్తనం అప్రతిహతంగా కొనసాగుతోంది. వారికి దాసోహం కాని దేశాల పై ఆంక్షలు విధిస్తూ, వివిధ దేశాల మధ్య విభేదాలు స్రుష్టి స్తూ ఏళ్ళు తరబడి యుద్ధాలు కొనసాగేలా చేస్తూ యుద్ధ విమానాలు, యుద్ధ సామగ్రి, మందులు, ఆహారం సప్లయ్ చేస్తూ కొన్ని దేశాల్ని లోబరచుకుంటున్నాయి. పాలస్తీనా పోరాటానికి బలపరచకుండా ఇజ్రాయెల్ కు వంత పాడుతూ 80 వేలమంది పాలస్తీనా ప్రజల ప్రాణాలు హరించారు. యుఎన్ ఓ తీర్మానాలను బేఖాతరు చేస్తూ, పాలస్తీనా ను సమర్థించే ఇరాన్ వంటి దేశాలపై అమెరికా యే ప్రత్యక్షంగా దాడి చేస్తుందని ట్రంప్ చేస్తున్న హెచ్చరికలు ప్రపంచం నివ్వెర పోయేలా చేస్తుంది. భారత్ కూడా పాలస్తీనా కు మద్దతు పలకడానికి జంకుతూ ఇజ్రాయెల్ కు సహకరించడం దారుణం. యూరోపియన్ దేశాల తోనూ కలిసి సాగేది లేదని, తమ

దేశ ఆర్థికాభివృద్ధే ప్రధాన మని నిర్ణయించుకున్న ట్రంప్ , చైనా తదితర దేశాల పైన విపరీతంగా టారిఫ్ లను అనగా దిగుమతి సుంకాలను 100 శాతం నుండి 200 శాతం వరకూ పెంచింది. ప్రతిగా చైనా కూడా టారిఫ్ లను పెంచింది. ప్రపంచం పై డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ కరెన్సీని బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేయడం అమెరికాకు కంటగింపుగా మారింది. మరోవైపు దేశంలో బిజెపి అసమర్థ పాలన లో నిరుద్యోగం, పేదరికం, నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులకు బ్రతుకు భారంగా మారింది. స్రుష్టించిన సంపద మొత్తం కార్పొరేట్ ల జేబుల్లో కి పోతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ అదానీ, అంబానీ లకు కారు చౌకగా ధారాదత్తం చేస్తున్నారు. దేశంలోని ప్రజలను మతం పేరుతో కులం పేరుతో విభజించి పాలిస్తున్నారు. మైనారిటీల పై విషం చిమ్ముతూ దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి లు రాజ్యాంగాన్ని సైతం వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీజేపీ వెనుక తోకాడిస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసింది. మహాత్మా గాంధీ మతసామరస్యం అనే సిద్ధాంతాన్ని గాఢంగా నమ్మారు. యీ భావజాలాన్ని వ్యతిరేకించిన గాడ్సే అనే మతతత్వ ఉన్మాది మహాత్ముడిని హత్య చేసాడు. ఈ మధ్య కాలంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత - గాంధీజీని దేశ ద్రోహి గాను, గాడ్సేను దేశభక్తుడిగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం బిజెపి చేతిలో అధికారం వుంది. తమ విధానాలను అడ్డుకున్న వారు దేశ ద్రోహు లవుతున్నారు. తమ మతమౌఢ్యాన్ని సమ్మతించే వారు అనతి కాలంలోనే దేశభక్తులు ఔతున్నారు.యీ పరిస్థితులు మారాలంటే పోరాటాలు ద్వారా మాత్రమే సాధ్యం అని వివరించారు. మహాసభ లో నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. మే నెలలో 5, 6 తేదీ ల్లో యలమంచిలి లో జరుగనున్న అనకాపల్లి జిల్లా మహాసభ లో పాల్గొనేందుకు ప్రతినిధులను కూడా ఎన్నుకోవడం జరిగింది.

మునగపాక మండల నూతనకమిటీ

మండల కార్యదర్శిగా ఎం . ఎ మాధవరావు , కమిటీ సభ్యులుగా ఆడారి రామారావు ,కొంతం జగదీశ్వర రావు, పెంటకోట సత్యనారాయణ, నరాలశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారు.

అనకాపల్లిలో ప్యూర్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - అనకాపల్లి : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ప్యూర్, ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లిలో తమ సరికొత్త షోరూమ్ శ్రీ సాయి లక్ష్మీ ఈ బైక్స్ ను ప్రారంభించినట్లు వెల్లడించింది. దాదాపు 750 చదరపు అడుగుల స్థలంలో విస్తరించి ఉన్న ఈ కొత్త షోరూమ్, భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి తోడ్పడుతుందని ప్యూర్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వదేరా అన్నారు. అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా స్వచ్ఛ రవాణా ఉత్పత్తులను అందించాలనే ప్యూర్ నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా రూ. 5000 విలువైన ఉప కరణాలు ఉచితంగా, వారంటీ పొడిగింపు పై 50% రాయితీ అందిస్తున్నామన్నారు. అత్యాధునిక ఎలక్ట్రిక్ రవాణా ఇంధన నిల్వ ఉత్పత్తులను అనకాపల్లికి తీసుకురావడానికి తాము సంతోషిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు వెలుపల మా నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నందున, ఈ షోరూమ్ మా అధునాతన ఈవీ సాంకేతికత, క్లీన్ ఎనర్జీ ఆవిష్కరణలను కస్టమర్లు ప్రత్యక్షంగా తిలకించటానికి కీలకమైన టచ్‌పాయింట్‌గా ఉపయోగపడుతుందని చెప్పారు. మా అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను మాత్రమే కాకుండా మా విప్లవాత్మక ప్యూర్ పవర్ ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులను కూడా ఈ ప్రాంతానికి తీసుకురావడం సంతోషంగా ఉంది " అని అన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీరామరక్షా రథయాత్ర

విశాలాంధ్ర - అచ్యుతాపురం : విశాఖ డెయిరి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని తంతడి, రాజన్న పాలెం, గండివానిపాలెం, దోసూరు, మడుతూరు, రామన్నపాలెంలో ప్రారంభించిన శ్రీరామరక్షా రథయాత్ర భక్తిశ్రద్ధలతో శనివారం జరిగింది. ప్రతి గ్రామంలోనూ శ్రీరామ రక్షా రథం కోసం మంగళ హారతులతో, కోలాటాలతో, భజనలు, కీర్తనలుతో పొలిమేర దగ్గర ఎదురుచూస్తూ రథం రాగానే ఘనంగా స్వాగతం పలికారన్నారు. గ్రామాల్లోకి తీసుకెళ్ళి అయోధ్య రాముడే తమ గ్రామానికి వచ్చాడని ఆనందోత్సాహాలతో దర్శించుకున్నారన్నారు . ప్రతి గ్రామంలోనూ ప్రసాదం వితరణ జరిగింది . ఈ కార్యక్రమానికి హాజరైన యలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లా రామకుమారి కోలాట బృందాల కళాకారులను అభినందించారు. ఎస్ఎస్ఎఫ్ గంగాధర్, రాజాన సన్యాసినాయుడు, కూండ్రపు నాయుడు, కొల్లి అప్పారావు, సర్పంచులు రాజాన నానాజీ, మోటూరు సంజీవ్, ధర్మిరెడ్డి నాయుడుబాబు, లాలం శ్రీను, ధర్మిరెడ్డి రాము, జువ్వాలనాయుడు, శర్మ మాస్టారు, చోడవల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్ పురంలో ఘనంగా ఏసుక్రీస్తు ర్యాలీ

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామంలో మండలానికి చెందిన వివిధ చర్చిల పాస్టర్లు క్రైస్తవ సోదరీ సోదరులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు సువార్త సంకీర్తనలతో ప్రజలకు ఆలపిస్తూ పోలీస్ స్టేషన్ నుండి సినిమా హాల్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమం ఆరాధన టీవీ వారి పరిచర్యలో ఏసుక్రీస్తు పునరుద్ధానుడని మరణం గెలిచి యున్నాడని లోక రక్షకుడు సాక్ష్యం ఇచ్చే ర్యాలీని శనివారం ఉభయ రాష్ట్రాల్లో నిర్వహించడం జరుగుతుందని పలువురు పాస్టర్లు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు క్రైస్తవులను తనను నమ్ముకున్న వారిని. అన్ని విధాల రక్షించబడునని తెలిపారు. క్రైస్తవులు ఏసుప్రభు కోసం నిరంతరం ప్రార్థన చేస్తూ ప్రార్థనలు చేస్తూ ఏసుప్రభు ఘనతను ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలం పాస్టర్ ఫిలోషిప్, అధ్యక్షుడు ఎన్ ఆంతోని రాజు, కృష్ణ దేవి పేట పాస్టర్లు నతని యేలు,, టైటస్, ఎం జాన్, వైసిపి పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర- సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ పి.వి.ఎన్. మూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కళాశాల ప్రాంగణంతో పాటు తరగతి గదులలో చెత్తను చీపురు పట్టి శుభ్రం చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ- పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం లో అందరూ బాగస్వాములు కావాలని, మన చుట్టూ ఉన్న పరిసరాలు ను శుభ్రమగా ఉండే విధంగా చూసుకుంటూ, పనికి రాని ఎలక్ట్రానిక్స్ వస్తువులు ను వర్యావరణ కు హాని లేకుండా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు తో పాటు బోధనేతర అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు పాల్గున్నారు.

జాతీయస్థాయి పోటీలకు అచ్యుతాపురం క్రీడాకారులు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు అనకాపల్లి జిల్లా తరపున అచ్యుతాపురం క్రీడాకారులు ఎంపికైనట్లు అధ్యక్షులు ఎస్ ఎన్ వి జగదీష్ శనివారం తెలిపారు . ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్ర రాష్ట్ర రగ్బీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు బి.సంధ్య, డివసంతలను సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు అభినందించారు. జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కోచ్ వెంకట్ మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీల్లో అస్సాంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారన్నారు . ఈ కార్యక్రమంలో అచ్యుత కాలేజీ కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు , కైట్స్ డిగ్రీ కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి పాల్గొన్నారు.

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వంగిడి, చిన్నయ్యపాలెం, రాజుపాలెం, ఎస్ ఎల్ నగరం వంటి సుమారు ఐదు గ్రామాల ప్రజలకు పెదపూడి పంచాయతీ సచివాలయం సిబ్బంది కొరత వలన, ఉన్న సిబ్బందికి సమయపాలన లేదని ఉదయం 11 గంటలైనా ఎవరూ రావడం లేదని వివిధ కారణాలతో సచివాలయానికి వస్తున్న ప్రజలకు వారి పనులలో జాప్యం జరుగుతుందని ఇదేవిధంగా సచివాలయానికి వచ్చి ప్రతిరోజు తిరిగి వెళ్ళిపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. అదేవిధంగా ఉన్న సిబ్బంది కూడా మండల కేంద్రానికి చిట్టచివరి గ్రామం కావడం వలన అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉండడంతో సమయపాలన పాటించకుండా వారికి నచ్చిన టైంలో రావడం వివిధ కారణాలు చెప్పి వెళ్లిపోవడం అనే పద్ధతి కొనసాగుతుందని ఇలా అయితే తమకు పనులు ఏ విధంగా జరుగుతాయని సిబ్బంది లేకపోవడంతో ఎండలతో పక్క పంచాయతీలకు వెళ్ళవలసి వస్తుందని ఇకనైనా సచివాలయానికి తగినంత సిబ్బందిని కేటాయించి ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

భూ సమస్యల పరిష్కారంపై మండల కమిటీ సమావేశం

విశాలాంధ్ర -యస్.రాయవరం : భూ సమస్యల పరిష్కారం పై మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ మనోరమ అధ్యక్షతన మండల స్థాయి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేసిన వాటిపై మండల స్థాయి కమిటీలో సమావేశం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్వసిద్ధి గ్రామంలో దళితుల స్మశాన వాటిక సమస్యపై వచ్చిన ఫిర్యాదు పై విచారించారు. వేమగిరి గ్రామంలోని ఒక రైతు సమస్య పరిష్కరించాలని వచ్చిన ఫిర్యాదు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె .రమేష్ బాబు, ఎంపీడీవో సత్యనారాయణ ఏఎస్ఐ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట : జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. కె. సత్య సాయి శ్రీనివాస్ భగవాన్ 77 వ ర్యాంక్, డేవిడ్ జాన్సన్ దేవి 2948 ర్యాంక్ ను సాధించారని ఆయన తెలిపారు. జేఈఈ అడ్వాన్సుడ్ కు 23 మంది అర్హత సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కె.నరసింహారావు, ప్రిన్సిపల్ భానుమూర్తి, అకడమిక్ ఇంచార్జి డి. శ్రీ లక్ష్మి అభినందించారు.

మాడుగులలో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగులలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ బీ.మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ వేస్ట్ కలెక్షన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఇంట్లో పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ కేంద్రానికి అందజేయాలని చెప్పారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో దుకాణాలు దగ్గరకు వెళ్లి షాపుల యాజమానులకు పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ కేంద్రానికి పంపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం. ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు పిల్లి ప్రకాష్, కార్యదర్శి పీటర్, కోశాధికారి బండి అనిల్, జాయింట్ ట్రెజరర్ సువార్త రాజు, పెదపాటి మేఘరంజన్, నెలపర్తి అర్జున్, పల్లా విలియం కేరి, తాటిపాక లోవరాజు, నెలపర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై హాస్పిటల్స్‌లో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - యలమంచిలి : జాతీయ అగ్నిమాపక వారోత్సవాలో భాగంగా యలమంచిలి పట్నంలోని వెంకటేశ్వర నర్సింగహోమ్, విజ్ఞు డెంటల్ హాస్పిటల్ లో డి రాంబాబు, సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్లకు, సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు సమయంలో సిబ్బంది పేషెంట్లను ఎలా రక్షించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని తైపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు ఆశీస్సులతో వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని కూటమి నాయకుల అభ్యర్థన మేరకు రెండు త్రాగునీటి బోర్లు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి నిధులతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు ప్రోత్సాలంతో గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వల్లా చిన్న కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ,గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొట్టిన ఘటనలో మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో కొత్తపట్నంకి చెందిన మహిళకు రోడ్డు ప్రమాదంలో గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది.ఈ ఘటనపై రాంబిల్లి ఎస్సై డి.నాగేంద్ర తెలిపిన వివరాలు మేరకు కొత్తపట్నంకి చెందిన చెల్లూరు భాగ్యాలు అనే మహిళ తన భర్తతో కలిసి తమ ద్విచక్ర వాహనంపై అచ్యుతాపురం నుంచి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఎపి39 యూక్యూ 5541 అను నెంబర్ గల వస్తు రవాణా ఆటో వెనకి నుంచి ఢీకొట్టడంతో మహిళకు కాళ్ళకి ఫ్యాక్చర్ కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం అనకాపల్లి ఉషా ప్రైమ్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.తన భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా తుని రైల్వే స్టేషన్ లో సిగ్నలింగ్ వ్యవస్థ, పోలీస్ స్టేషన్ లో పోలీస్ ల విధులు నిర్వహణ, బాధ్యతలు పోస్టు ఆఫీస్ లో వివిధ రకాల సేవలు, దేవాలయాల సందర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి - 2 జి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు హరికృష్ణ, సుజి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాణా సంచా తయారీ కేంద్రంలో అధికారులు తనిఖీలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని అరట్లకోట సమీపంలో బాణాసంచా తయారీ కేంద్రంలో రెవెన్యూ, పోలీస్, పంచాయితీ, అగ్నిమాపక సిబ్బంది అధికారులు తనిఖీ నిర్వహించారు. కోటవురట్ల మండలంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తనిఖీలు నిర్వహించారు. బాణాసంచా తయారు చేసేందుకు అనుమతులను పరిశీలించారు. నిబంధనలను పాటిస్తున్నది, లేనిది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి.సత్యనారాయణ, సీఐ జి. అప్పన్న, ఈవోపీఆర్డి సిహెచ్. చంద్రశేఖర రావు, డిటి రాజేంద్రప్రసాద్, ఏ ఈ కచేరి, సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, నిర్వహకులు కంభంపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు టాటా గ్లూకోస్, వాటర్ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - చోడవరం : ఏప్రిల్ 19, మండలంలోని రెండవ మేజర్ పంచాయతీ అయిన గోవాడ గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు శనివారం జనసేన, బిజెపి ఆధ్వర్యంలో టాటా గ్లూకోజులు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండుతున్న ఎండల్లో ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పనలో భాగంగా తమ వంతుగా కూలీల దాహార్తిని తీర్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏడువాక నూకరాజు, బండి గోపి, కరణం శేఖర్, నీటి సంఘం డైరెక్టర్ ఏడు వాక శీను, ధర్మశెట్టి దాలినాయుడు, వేపాడ అప్పారావు, బండి సూరిబాబు, బిజెపి నాయకులు ఏడువాక వెంకటరమణ, మల్రోజ్ భాస్కరు పాల్గొన్నారు.